

# మహాన్నభావ్రుడు మా నాకూల సాయిబు

డా॥ వి. ఆర్. రాసాని

**గో**లుకొండ, పెనుగొండ, పత్తికొండ మాదిర్తోనే మా ఊరికీ కొండ అనే పేరుండాదిలే .... అదే కొండగాని కొండ గుర్రంకొండ. ఆ గుర్రంకొండకు కొంతదూరంలో వొాగ సిన్న పల్లే మా ఊరు!

**ముం**దుకాలంలో ఆ పల్లెలో మల్‌రెడ్డి అంటా వొాగ ఆయకట్టు రైతుండేవోడు. ఆయప్పకు పెండ్లయ్యి ఏడేండ్లయినా సంతు గలగలా. ఆయప్ప భారియే ఆదిలిచ్చమి. మహన్నిబావురాలు, గొప్ప ఇల్లాలు. తన కడుపులో వొాగ కాయ, వొాగ సిన్న నలుసు పుట్టలేదే అంట ... వొాగిటే యాతన బడిపోతావుండె మహాతల్లి. వంజెదానా, గొడ్డుబోతుదానా అంటా సూటి పోటి మాటలనే ఆడోళ్ల ఎటకారాలు ఇనలేక ఇంట్లోనే ఇరగబడి సస్తా వున్నిందనుకో!

ఆ బారీను దీసుకోని మల్‌రెడ్డి తిరగని దేవళంలే, తొక్కని పున్నెచ్చేత్రం లే, మునగని తీర్తం లే! ఎందరో దేవతలకు మొక్కిరి. సెర్లోపల బాలరెడ్డమ్మకు కూడా ఎండి గొడుగు జేయిస్తామంటా సెట్టుకు రాతి ఉయ్యాల్లు గట్టి జోలపాట పాడిరి. సంతు గలగలా! ఎన్నో రొతాలు, నోములూ జేసిరి. ఇంక ఏమేమో పడుబాట్లు బడిరి. అయినా సంతు గలగలా!


ఇది ఇట్టుంటే, కలకడ దగ్గిర సాయిబులగ్రహారం అంటా ఒక తురకపేటుండాది. ఇదేందప్పా? యాడన్నా బ్యామ్మలగ్రహారాలుంటాయి గానీ, సాయిబులగ్రారాలుంటాయా అంటా యాడన్నా ఇచిత్రకపోయేరు.

ఈ అగ్రారంలో ఉండే సాయిబులు గూడా బ్యామ్మల మాదిర్తోనే ఊరికి ముందరుండే సెర్లోకి బొయ్యి పిల్లా జల్లా అందరూ తానాలాడి, గుడ్డలుతుక్కోని, ఆ సెరువుకట్టమిందనే సెట్లకు సోలుపుగా గుడ్డలారేసుకుంటా ఉంటారు. ఆ సెరుమ సుట్టకార్ల పచ్చంగా పైర్లు, సెరుకు తోటలుంటాయి. సెట్లల్లో ఎబ్బుడు సూసినా నానా పచ్చిజాతీ కాయా కసురు తారాడతా ఉంటాయి. ఆ అగ్రారంలో వుండే వోళ్లంతా బీదా బిక్కీ సాయిబులే! ఎమరుగ్గానీ అరసెయ్యంత మడిసెక్కగానీ, సేనుగానీ వుంటే వట్టే అనుకో. వోళ్లు నీసు ముట్టినా గూడా బ్యామ్మల మాదిర్తోనే, దినామ్ము పొద్దున్నే సెర్లో తానాలాడి గుడ్డలారేసుకుంటారు గాబట్టి ఆ తురకపేటకు సాయిబులగ్రారం అంటా పేరొచ్చిండాదని గెడ్డం నెరిసిన ముసిలోళ్ల నడిగితే సెప్తా ఉంటారు. ఆ అగ్రారంలో ఉండే సగంమంది ముసిలిమానులు ఆ సుట్టుపక్కలుండే పీలేరు, కలికిరి, వాయిల్పాడు, సింతపర్తి, గుడిబండ, మద్రిపాడు, కల్లూరు, పుల్చెల్ల వంటి ఊర్లలో జరిగే సంతలకు సరుకులేసకపొయ్యి, అంగళ్లుపెట్టి బతకతా ఉంటారు. ఇంకొందరు సింతపండు, మాడికాయలు, వట్టిసేపలు యాపారం జేసుకోని బతకతారు.

అద్దో ... అట్ట సంతలకు సరుకులంగడి బెట్టి బతికే వొాగాయప్ప చిగవుస్పీరు'!

అరే! తాతాచారులుకు పీర్ల పండక్కు ఏంది సంబంధమన్నట్టు మన కతకూ, ఈ గవుస్పీరుకు ఏంది సంబంధం అంటా మీకు సెడ్డ అనమానం వచ్చేసుండొచ్చు. సెప్తా! అది గూడా సెప్తా!

పెతి ఆదోరంనాడు గురంకొండలో సంత జరగతాది. ఈ గవుస్పీరు పెతి ఆదోరం పొద్దున్నే ముగంకూడా కడుక్కోకనే సరుకుల మూటెత్తుకోని గురంకొండ కొచ్చేస్తాడు. సంతంటే ...



మద్దేనమెప్పుడో గదా కూడేది. అందాక ఏం జేయాల? ఊరికే ఉండేదెందుకులే అని, సంతేలదాకా మా ఊర్లో ఆ మల్‌రెడ్డి ఇంటి ముందర రెండు ఈతసాపలు బరిచి అంగడి పెడతాడు. ఆడ అట్ట సంతేలదాకా యాపార్ఠం జేసుకోని ఆ మల్‌రెడ్డింట్లోనే అన్ని సద్ది నీళ్లో, లేకంటే పిడసన్నమో దినేసి సంతకు యలబారిపోతా ఉంటాడు. ఆ మాదిరిగానే మల్‌రెడ్డికీ, గవుస్పీరుకు రానురాను మంచి నేస్తం గుదిరింది. ఆ నెత్తంతోనే వొగరి బాధలు వొగరు సెప్పుకుంటా వస్పారు సుట్టాలు మాదిరిగా అయిపొయినారు.

వొగదినము ... ఆదోరంనాడు ... ఇంటిముంద రంగిడేసిండే గవుస్పీరు దెగ్గిరకొచ్చి మల్‌రెడ్డి తన గోస్టంతా సెప్పుకోని బలే యాష్టపోయినాడు. ఆయప్ప యాతన సూడలేక గవుస్పీరు "యేమప్పా, మల్‌రెడ్డీ! మా దేవుడికీ కూడా వొగతూరి మొక్కు ... ఏ పుట్టలో ఏముండాదో ...? మస్తాన్‌పేట దెగ్గిర మా పకీరు వస్తాన్ వల్లీ సమాదుండాది గదా! ఆ వల్లీ దర్గా మూడు సుట్లు తిరిగి 'అల్లా కే నామ్!' నమాజ్ సేస్కో! నీకు పిల్లా పుడతాది. ఈ వల్లీ మా అల్లాకి ప్రెతిరూపం భాయీ! ఆయన దయవల్ల మీకు బిడ్డా పుడతాది. గ్యారంటీ! వల్లీ పేరు పెట్టుకో! ఆయనే కాపాడకొస్తాడు!" అంటూ సలహా ఇచ్చె.

అందుకు మల్‌రెడ్డి, "అవును పీరూ! వల్లీ మీ సాయిబుల దేవుడు గదా!" అంటా రొంత గిలిపడే.

"భాయీ! మతం ఏదైనా మనుషులంతా వొగటే. నేనే సూడు, మీ ఇందువులు ఏసుకుండే నామం వేసుకుంటా! హెందుకో తెలుసా?..." అంటూ ఒక్క క్షణం ఆగి గాలి పీల్చుకుండె.

మల్‌రెడ్డి ఆయప్ప మొకంకల్లా చూసె. ఆయప్ప నొసట్న నిజ్జంగానే ఏలుపొడువు ఎర్ర నామం మెరిసిపోతా వుండె. మల్రెడ్డి ఇసిత్రంగా ఆయప్ప మొగం దిక్కే సూస్తా వుండె.

గవుస్పీరు మల్లా జెప్పె -

"నా కొడుక్కి సంవత్సరం పాయంలో శానా కష్టమొచ్చి. పొట్ట ఉబ్బరించి, ఎగసోస బట్టె. బిడ్డకి ఏమేమో సేస్తి. నా వల్ల గాలా! వల్లీకి మొక్కితి, అల్లాకి మొక్కితి. బాగ్గాలా. వొగ మంచి పకీరు దగ్గిరనుంచీ మంత్రించిన తాయెత్తి దెచ్చి గడితి. ఊహుఁ బాగ్గాలా! కడాకు ఏవురో నీ మాదిరే ... వొగ ముసిలాయప్ప ... 'తిరపతి ఎంకన్నకు మొక్కరా, ముండాకొండకా! బాగయిపోతా'దనె. అట్టే ఆ ఎంగటేసుకు మొక్కితి. బాగయిపాయ. అబ్బుట్నుంచీ గదా భాయీ, నేను ఈ నామాలేసుకుంటా ఉండేది. ఇబ్బుటికీ నేను అప్పుడప్పుడూ తిరుమలకు పొయ్యి సామిని సూసుకోని వస్తావుంటా కదా! దేముడిదీ ఏముండాది, రెడ్డా! ఆయన లోకానికి వొక్కడే ... మడుసులు కొల్సే రూపాలు వేరు. ముందు మనసులు బాగుండాల. అవి బాగుంటే ... ఈ మడుసులు బాగుంటారు. మడుసులు బాగుంటే ఈ జగతి బాగుంటాది!" అంటా గవుస్పీరు ఉపదేశం జేసె.

'ఏ యెద్దయితే ఏముండాది దుక్కి దున్నేదానికి! అట్టే, ఎవురి దేముడయితే ఏముండాది మంచి జేసేదానికి' అనుకోని మల్‌రెడ్డి మస్తాన్‌పేట పయనమైపోయి వల్లీ దర్గా మూడు సుట్లు దిరిగి, సాంబ్రాణి దూపమేసి మొక్కుకుండె. వల్లీ దయ ఏమో ... ఆ సంవత్సరమే ఆయప్పకు కొడుకు బుట్టె. ఆ కొడుక్కి మల్‌రెడ్డి 'మస్తాన్‌రెడ్డి' అంటా పేరుబెట్టె.

వంటి సెట్టు వనమైనట్టు ఆ మస్తాన్‌రెడ్డి పెరిగి పెద్దోడై పెండ్లి జేసుకోని ఆరుమంది బిడ్డల్ని గనె.

ఇంకా అర్థంగాలా ... ఆ మల్‌రెడ్డే మా తాత! ఆ మస్తాన్‌రెడ్డే మా నాయన!

అట్ట ఆ గవుస్పీరు ... అదే ఆ నామాల సాయిబు మా తాతింట్లో దీపం పెట్టె. అంతే గాకుండా ఇంగొగసారి ఇంగొగ పెద్ద సాయమే జేసె మా నామాల సాయిబు.

అప్పుడు నేను పదేండ్ల వయసులో ఉండే యెసుగాయను.

అబ్బుటికి నామాల సాయిబు బాగా ముసిలాయన అయిపోయుండె. తెల్లగా ... మూరెడు పొడుగుండే గెడ్డము, జానెడు పొడుగు మీసాలు, గోగునార గప్పుకున్నట్టు ... గిరదాల జుట్టు ... అయినా అంగిడేస్తానే ఉండె.

వొగదినం ... సంతనాడు నామాల సాయిబు దెగ్గిర సరుకులు గొంటా మాయప్ప రెండు నాంకొమ్ములు గూడా కొనె.

"ఎందుకురా బిడ్డా, మస్తానూ! నాము కొమ్ములు..." అంటా అడిగె నామాల సాయిబు.

"ఏమీ లేదు, మామా! మా సిన పాపకు పుట్టెంటికిలు తీయ్యాల. అందకనీ ... వచ్చే బేస్తారమే కొండకు 'ఇల్దీర్థం' బోవాల!" అనె మా నాయన.

ఆ మాట ఇనేకుందికి నా సావిరంగా నాకు సంతోషం పట్టగుల్లా. ఎప్పుడొప్పుడు బేస్తారమొస్తాదా నుండె.

ఆ దినము రానే వచ్చె.

ఆ ముందురోజు రేతిరే ... మా యమ్మా, మా యక్కా సేరి పుల్సన్నం జేసి మూటలు గట్టేసిరి. ఆ మూటలు మోసేదానికి మ్యారకు గుడ్డలుతికే మా సాకలోబన్న గూడా అబ్బుడే రెడీ అయిపాయ.

నేను అదేమీ గెవనించలా. బాగా నిద్దరబొయినా. ఆ నిద్దట్లో సావి కొండకు బొయినట్టే. ఆడ తిరిగినట్టే. ఆ ఎంగట్రవణ సావిని జూసినట్టే ... వొగిటే సొబనాలు రాబట్టె. ఆ సొబనాల్తోనే ఆ రేతిరి తెల్లారిపాయ.

సరిగ్గా తెల్లారి నాలుగ్గంటల కనుకుంట.

"వొరే వొరే నడిపోడా! లెయ్యంద్రా మీ

ఇత్తగిల!" అంటా మాయప్ప ఈడ్సి పిర్రమింద వొగ దెబ్బేసి లేపిందాకా నాకు మెలకవే రాలా!

అబ్బుటికే మా ఇంటెనక తట్టకింద మూసిపెట్టిండే మా అన్నేకారి కోడిపుంజు 'కొక్కరకో!' అంటా, మా కవిలిబాయి నీళ్ల కాలవంత పొడుగుతో, మెడకాయ సాచి రెక్కలు పటపటా కొట్టుకుంటా వొగిటే కూతలేస్తావుండె.

అందరమూ లేసి తానాలాడేసినాము.

అబ్బుటికే మాయమ్మ నట్టింటి దీగూట్లో దీపం పెట్టి, ఇల్లలికి, ముగ్గులు బెట్టేసిండె. మాయప్ప, నట్టింటి గోడకు, దీగూడు కింద మూరడెత్తులో సిక్కుడాకు పసురు బూసి దానిపైన మూడు నామాలేసేశ. అరసేతిలో నాంకొమ్ము సాదుకోని, వొగ ఈనపుల్ల అందులో అద్దుకోని అందరి ముఖాలకూ నామాలేసేశ. అనాక కర్పూరం ముట్టిచ్చి, టెంకాయ గొట్టి "వొరే గోయిందులు బెట్టంఁడ్రా!" అంటా గెట్టిగా "గోయిందా! గోయిందా!" అనే.

మేమందరం ఆ మాటతో వొగేతూరిగా "గోయిందా! గోయిందా!" అంటా దొంగలుబడిన ఇంట్లో వోళ్లమాదిర్తో అరిసేసినాము. ఆ దెబ్బకు మా పక్కింటి పందిలికింద కట్టేసున్న ఎద్దులు బెదిరిపోయి, పగ్గాలు తెంపుకోని సేండ్లోకి పరిగెత్తినాయి.

మా వొదిన సంకలో అంతవరకూ తూగతా వున్న సంవత్సరం బిడ్డె మా పెద్దోడు భయపడిపోయి, "అమ్మో!" అంటా మేళమెత్తుకుండె. మా వొదిన వోడి ఈపు తడతా దీపం సూపిస్తా ... "ద్యామ్మ (దేవుడు) నాయనా! జేజి ... సూడ్రా! ద్యామ్మ జూడరా కొడకా!"

అంటా సదుమాయించిందాంకా వొడు ఆ మేళమాపలా.

అందరఁమూ మూటా ముల్లె సర్దుకోని, తలా వొగిటి సేతబట్టుకోని గుర్రంకొండ బస్టాండుకొచ్చి, ఆడ వాయల్పాడు బస్సెక్కి వాయల్పాడులో దిగి ఆడుండే రైల్ టేసనుకొస్తిమి. ఆడ దర్మారం - పాకాల బండెక్కి పాకాల్లో దిగి, తిరపతి బండెక్కి సెందరిగిరిలో దిగి, మంగాపురం దారిగుండా నడుసుకుంటా ... ఆడ భత్తిపాటలు పాడుకుంటా కొండెక్కతావుండే భత్తుల పాటలింటా ... ఆ పాటలు ఆ కొండల్లో ధ్వని పలికతావుంటే ఇచిత్రకపోయి కూత వేసుకుంటా ... దారిపక్కన సెట్లల్లో ఎగిరెగిరీ దూకతా వుండే గండంగులు, ఎర్రకోతులూ ... కుశాలగా సూసుకుంటా ... నూరు మెట్ల కనము సేరుకుంటిమి. ఆడ సిమిటీ మెట్లు నూరుండాయనీ అందుగ్గాబట్టే దానికి నూరు మెట్ల కనమని పేరొచ్చిండాదని మాయప్ప సెప్పె. దాన్ని దాటుకుంటానే కొండ ...

అబ్బుటికి సరిగ్గా పొద్దు నడిమింటి కొచ్చేసిండాది. గబగబా ధర్మసత్రానికి బొయ్యి, రూములు దీసుకోని సద్దన్నాలు దిని, బీగాలేసుకోని కల్యాణ కట్టకుబొయ్యి అందురం సుబ్బరంగా గుండ్లు గొట్టుకోని ధరమదరశనానికి పోదామనుకుంటే యీలుబడలా. ఇంక ఊరికే వుండి ఏవి జేసేదిలేని అందరమూ మళ్లా సత్రానికొచ్చి కాసింత బత్తెము. బోకులు ఎత్తుకోని మళ్లా రూములు బీగముద్రలేసుకోని 'గోగర్భం' పయానమైతిమి.

అది సన్నని బండి బాట. దానికీపక్కా ఆ పక్కా జామతోటలు ... అందులో యిరగ్గాసిండే జామసెట్లు, ఆ సెట్లల్లో తిరగతా అరస్తా వుండే రామసిలకలు ... అన్నీ సూసుకుంటా 'గోగర్భం' డ్యాము సేరుకుంటిమి. అబ్బుటికది కొత్తగా కట్టిండార్లే. ఆ డ్యాముకు రామలచ్చుమిణులు మాదిరి రెండే రెండు తలుపులుండాయి. పెదపెద్ద పైపులగుండా నీళ్లు దేవస్థలానికి, దిగవ తిరపతికీ బోతుండాయి.

అది బెమ్మోత్సవాల టైము గాబట్టి యాడజూసినా జనాలే వుండారు. ఆ డ్యాంకాడనే, మూడు రాళ్లు పొదిగించి మా యమ్మోళ్లు అన్నం వండబెట్రి. ఆడ యాడ అడుగు బెట్నా మోకాటెత్తున గెరికి, ముడుపు దామర బలుసుకోనుండాది. నేను, మా తమ్ముడు, మా సెల్లి, ఆ ముడుపు దామరతో ఆడుకుంటా వుంటిమి. అది ముట్టుకుంటే ముడసకపోతా వుంటే ... మాకు బలే తమాసగా వుండె.

ఆడనే ... కొన్ని నారవాకులు, తీంఁడ్రాకులు పెరుక్కోని నేలపైన పరుచుకోని అన్నానికి కూసింటిమి. ఇంటినించీ దంచకొచ్చిండే సెనిగ్గింజలు పొడిలో అన్ని నీళ్లు పోసి కలిపి సెట్నీ తాయరుజేసె మా యమ్మ. దాంతో అన్నాలు తింటావుంటే మమ్మల గుర్తుపట్టి ఆడికొచ్చె వగాయప్ప. ఆయప్ప అరవయ్యేండ్ల తెల్ల గెడ్డపాయన. సూసేదానికి మడిసి ముసిలోడయినా ఎర్రంగా సిమ్మలా యాపిలి మాదిర్తో నిగనిగలాడతా వుండె. మా మొగాల్లో మాదిర్తోనే ఆయప్ప మొకానా మూడు నామాలు మెరిసిపోతా వుండె. అందులో ఆ తెల్ల నామాల మద్దెనుండే ఎర్రనామం, ఏలు పొడుగుతో ఆయప్ప మొగానికి తగినట్టుగా వుండె.


ఆయప్ప ఎవురో గాదు. మా ఊరి సంత సాయిబు, నామాల సాయిబు, గవుసుపీరు!

"ఏం మస్తాన్‌రెడ్డీ! కొండకు ఇల్దీర్తమొచ్చిండావా?" అంటా మమ్మల జూస్తానె అడిగె.

"ఆఁ ... అవును, మామా! మరి నువ్వు?" అంటూ అడిగె మా యప్ప.

"నేను కనీసం పదిరోజులకొగసారి కావలికి సరుకులుకు బోతా గదా! ఆ సరుకులు కొచ్చినబ్బుడు టైము సిక్కితే ఇట్టొచ్చిబోతావుంటా!" తన రాకకు కారణం సెప్పె నామాల సాయిబు.

"సరే ... సంగటేల ... నువ్వా అంత దినేసి పో!" అంటా మాయప్ప, ఆయప్పకూ రెండు నారవాకులందిచ్చె. ఆ యప్పా అంత దిని నీళ్లు దాగి అదీ ఇదీ మాట్లాడతా కూసుండె.



"య్యోవ్, మస్తాన్‌రెడ్డీ! ఈ మడుసులంతా ... కొండకు వచ్చేటబ్బుడు ఇంతింత పొడుగాకు ఎంటికెలు బెంచుకోని, వచ్చి, ఇంటికి బొయ్యేటబ్బుడు మాత్రం ... సుబ్బరంగా బోడుగుండు గొట్టించుకోని యెందుకు బోవాల? అట్ట గుండ్లు కొట్టుకుండేది మా ముసల్మాన్లు గదా!" అంటూ అడిగె నామాల సాయిబు.

మాయప్ప రోంతసేపు ఆకాసింలోకల్లా జూసి యోచన జేసె. అనక జెప్పె.

"ఈ ఎంగటేస్పరసాఁవి కిద్దురు పెండ్లాలు గదా! లచ్చిమీ దేవీ, అలివేలి మంగ! ఆయప్పకు. ఆయమ్మగార్లు ఇద్దురు సాలక, కలలో కనిపించిన ఢిల్లీ పచ్చాన్ కూతురు 'నాతి కన్నుల సిన్నబూబు' ను యెత్తకొచ్చేసి మనువాడినాడంట. ఆ నాతికన్నుల సిన్నబూబే బీబీ నాంచారి. ఆ ఎంగట్రఁవణ సాఁవి ఆ యమ్మను కొండకు దెచ్చినబ్బుడు 'ఇక్కడ నాకెవురుండారు, వొగ సుట్టమా పక్కామా! మండే ఇద్దురు సవుతుల్లో వొగిటేమొ, వైకుంఠం జేరిపాయ. ఇంగొగిటేమొ అలిగి సిత్తానూరు (తిరుచానూరు) జేరిపాయ. ఇంక నాకిక్కడ తోడెవురుండారు? నీడెవురుండారు? ఈ కొండకు వచ్చే వోళ్లంతా మీవోళ్లే గదా! మావోళ్లెవురుండారనీ ...' అంటూ శానా యాస్టపోయి కండ్లనీళ్లు బెట్టుకున్నదంట. అందుకా సాఁవి 'అట్టెందుకు దిగులు పడతావే నాంచారీ! ఈడికొచ్చేవోళ్లంతా వచ్చేటప్పుడు గెడ్డాలు, మీసాలు జుట్టు పెంచుకోని మావోళ్లుగా వస్తారు. పోయేటప్పుడు గుండ్లు కొట్టించుకోని మీవోళ్ల మాదిర్తో బోతారు, పో!' అంటా వరమిచ్చినాడంట! అందుకని ఎగవ తిరపతికొచ్చినోళ్లంతా సుబ్బరంగా గుండ్లు కొట్టుకుంటారు."

నా మనుసులో వొగ అన్నేకారి అనమానం బుట్టకొచ్చె.

"అట్టయితే, కాళస్తిరిలోను, తలకోనలోను, సెర్లోపల్లె బాలరెడ్డెమ్మ గుండుకాడను, ఇంకా పాకాల సుబ్బరమణిసామికాడను కూడా శానామంది గుండ్లు కొట్టుకుంటారే, కావిళ్లెత్తుకోని తిరత్తణికి బోయేవోళ్లు, అయ్యప్ప కొండకు బొయ్యేవోళ్లు గుండ్లు కొట్టుకుంటారే ...ఎందుకు?" అని అడిగితి.

ఆ మాటతో మా నాయన వొగ్గెడివు నాకల్లా వొగసారి బిత్తరపోయినట్లు చూసి, "వొరి వొరి నీడి బగిసిమార! ఈ మిడిమేళం నా కొడుక్కు ఎట్ట ఆలోశన్లొస్తాయిరా భగమంతుడా! దీనికెట్ట సమాధానం సెప్పేదిరా సీరామసెంద్రా! కడాకు నా నీరుకు పుట్టిన ఈ కొంతేగాలం నాకొడుకు సేతిలో సిక్కలకపోతినే!" అంటూ నిరిజీవి మాదిర్తో నిలబడిపోయె.

నాకు బలే అనుమానాలు వస్తాయిలే. యేది జూసినా అదెందుకట్టుండాది? ఇదెందుకిట్టుండాది అంటా అందర్ని అడగాలనిపిస్తావుంటాది. అడిగితే సరిగ్గ సెప్పరు. ఇట్ట ఇంకా శానా అనుమానాలు నా తలకాయి పుర్రెలో అట్టే వుండిపోతావుండెలే. ఆ అనుమానాలు తీరేదెట్టరా మహన్నిభావా అంటా అప్పుడప్పుడు నా మనుసు బో యాస్టపోతావుండె గూడా.

మాయప్పా, నామాల సాయిబు ఇంకా ఏమేమొ మాటాడుకున్నె. తర్వాత నామాల సాయిబు గోగర్భంకల్లా దిగబడిపాయ. మేము అన్నీ సర్దుకోని సత్రానికొచ్చి, ఆడ మళ్లా తానాలాడి సాఁవి దర్శినానికిని కీల్లో (క్యూ)కి జేరుకుంటిమి. ఆ దినం తెల్లారెబ్బుడో దరిశినమాయ. ఆ తర్వాత సత్రానికొచ్చి మూటా ముల్లె సర్దుకోని దిగవ తిరపతి దారి బడితిమి. అట్టే ... రోడ్డు అంచుకి బొయ్యి కిందికి జూస్తే ... కండ్లు దిరిగిపొయ్యే అవ్వాశేరు కోన జూస్తిమి. ఆ దారి పొడుగూకు కనిపిస్తావుండే ... కోతిల్ని, గండంగిల్ని జూసుకుంటా, వోట్ని యెక్కిరించుకుంటా వస్తావుంటే నాకింకొగ అనుమానం గలిగె.

"అసలు ఈ అవాశేరు కోనెందుకు ఇంత తగ్గులో వుండాది? అసలు ఎంగటేస్వుడెందుకు కొండమిందనే వుండాడు? ఆ మాటకొస్తే దేవతలందురు శానామటుకు కొండలపైనే ఎందుకు నిలిసినట్టు?"

అదే అడిగితి మా యప్పను.

'వొరివొరే ... ఈ యగడ్తం నాకొడుకేసే కొచ్చిన్లు పెద్దపెద్ద పప్పుశార్లుగ్గూడా రావరా తండ్రీ! ఇంగ ఇట్టవాటికి నేనెట్ట జవాబు సెబుదు? ఏ ఏట్లో దూకుదు? ఏ గంగలో మునుగుదు?' అంటా మనసులోనే తత్తరబిత్తరపడి, "వొరే, నీయమ్మ ఉల్లీబిత్తిరి నాకొడకా! నోరుమూసుకోని రారా! లేకంటే ఎత్తి అవాశేరు కోనకవతల పడేట్టు ఇసిరేసేస్తా!" అంటా కసురుకుండె. దాంతో నేను నోరు మూసుకోనుండిపోతి.

ఇట్ట యట్టో వొగట్ట సుక్కలా పర్వతం జేరుకుంటిమి. ఆన్నించీ సూస్తావుంటే ... నా సాఁవి రంగా దిగవ తిరపతిలో ఇండ్లు ... సోలుపుగా నిలబెట్న అగ్గిపెట్టెలు మాదిర్తో కనిపిస్తావుండె. 'వోరి అన్నేకారి దేవుడా! యత్రాసాఁవీ ఈ కొండ దిగేది' అంటా వొగ్గెడివు బీతుబట్టుకుండె నాకు. యట్టనో ... యాస్టపోతా ... గసపోస్తా కొండదిగి నేరుగా



## ముగ్గురు ముఖ్యమంత్రులచే డాన్సుచేయించిన సలీమ్

డిసెంబరు 31 రాత్రి. హౌస్ నెంబరు 1. బజుల్లా రోడ్. వందలాదిమంది గొప్ప డాన్సర్లూ, సహాయ సహకారదర్శకులూ, మిత్రులూ, శ్రేయోభిలాషులూ...తో కిటకిటలాడుతూ, కోలాహలంగా కనిపించే డాన్స్ డైరెక్టర్ సలీమ్ ఇల్లు. కారణం జనవరి ఒకటి ఆయన పుట్టినరోజు. సినిమా షూటింగ్ ప్రారంభం అయిందంటే హీరో హీరోయిన్‌లు ఎవరైనా, మిగతా సాంకేతికవర్గం ఎవరైనా ముందుగా డాన్స్ డైరెక్టర్‌గా సలీమ్‌ను బుక్ చేసుకునేవారు. ఆలస్యంగానైనా భాగ్యనగరానికి తరలివచ్చిన సలీమ్ ఆశించనంత రెస్పాన్స్ లేదంటున్నాడు. ప్రస్తుతచిత్రాల్లో ముగ్గురు నలుగురు డాన్స్ డైరెక్టర్లుండే పద్ధతి అనారోగ్యకరమైందనే బాధను వ్యక్తం చేశారు. కారణం చిత్రకథమీద, సిచ్యుయేషన్‌మీద డాన్స్‌డైరెక్టర్‌కు ఒకపట్టు ఉండాలి. "ఆరోజుల్లో ఎమ్.జి.ఆర్.గారు, ఎన్.టి.ఆర్.గారు, జయలలితగారు తన నృత్యదర్శకత్వంపట్ల విపరీతమైన ప్రేమాభిమానాలతో నన్ను ఆదరించినవారే! ముగ్గురు ముఖ్యమంత్రులతో డాన్స్ చేయించే అదృష్టం నాకు కలిగింది" అని ఆనందం వ్యక్తం చేశారు.



## 'రాజాజీ'గా గోవింద

సినీజనం మూఢనమ్మకాలకు అంతేలేదు. జ్యోతిషాన్నేకాక కనబడ్డ వాటినన్నింటినీ నమ్ముతారు. గతంలో 'నంబర్ వన్, రాజా' అని పేర్లు పెట్టిన సినిమాలు బాక్సాఫీసు దగ్గర హిట్ అయ్యాయి. డేవిడ్‌ధవన్ తీసిన 'రాజాబాబు', హర్మేశ్‌మల్హోత్రా చిత్రం 'దూల్హేరాజా' బాగా నడిచాయి. దీంతో తన తదుపరి చిత్రానికి దర్శకనిర్మాత విమల్‌కుమార్ 'రాజాజీ' అని పేరుపెట్టాడు. దీనిలో జంట గోవింద, రవీనాటాండన్. ఇటీవలే హైదరాబాదు పద్మాలయ స్టూడియోస్‌లోనూ, బెంగుళూరులోనూ షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రంలో కాదర్‌ఖాన్, దివ్యాదత్త, మోహన్‌జోషీ శక్తికపూర్, దినేశ్‌హింగూ, హిమానీశివ్‌పురి, శశిశర్మ, రాకేశ్‌బేడీ, మాస్టర్ ఓంకార్, ఆశిష్‌విద్యార్థి తక్కిన తారాగణం. కథ: సతీశ్‌జైన్, మాటలు: కాదర్‌ఖాన్, సంగీతం: ఆనంద్-మిలింద్. "సరదాగా నడుస్తూ హాస్యస్ఫోరకంగా వుంటుంది నా చిత్రం" అంటున్నాడు విమల్‌కుమార్. కొత్తల్లో దాదాపు ఇతని అన్ని చిత్రాల్లోనూ గోవిందే హీరో. మరిప్పుడీ చిత్రం ఎలా నడుస్తుందో చూడాలి.

ఫొటో: జగదీశ్ ఔరంగాబాద్కర్

ధరమసత్రానికొచ్చి రూములు దీసుకోని 'ఓ' రెండు గంటలకంతా ఆడనే అన్నాలొండుకోని తిని సందేల గోయిందురాజులు సావిని జూసుకుంటిమి.

ఆమింద టీలు (స్టీలు) సామాన్లు, కొన్ని పిత్తలి సామాన్లు, ఇంకొన్ని సిలవరి పాత్రలు కొనేదానికి ... అట్టే బజారుకు యలబార్తిమి. అబ్బుటికి శానా సీకటి బడిపోయుండె.

ఆడ వొగ అంగిట్లో మా యప్పావోళ్లు టీలు సమాన్లు బేరమాడతావుంటే, ఆ పక్కనే ఇంగొగ షాపులో మా యమ్మావోళ్లు కాటికె, తిలకము, పసుపు కుంకాలు కొంటా, గాజులు తొడుక్కుంటా వుండ్రి. ఆన్నే మా సెల్లి, మా తమ్ముడు గూడా కూసోనుండ్రి. మా పెద్దోడు మా వొదినె వళ్లో నిద్దరబోతా వుండె. ఇంతలోపల ఆ ఈదెంటే బాండు మేళాల్తో పుసపపాలికి (పుష్పపల్లకి)మింద దేవుడి మెరవణి వచ్చె. ఆ మెరవణి అట్ట రంగనే బజార్లో వుండే జనాలు, అంగళ్లలో వుండేవోళ్లు అందరూ దేవుడికి మొక్కుకుండేదానికి ఆడ సేరిపోతావుండ్రి. బాండుమేళాలోల్లు, దివిటీలు పట్టేవోళ్లు, పెట్రమాక్సులైట్లు మోసేవోళ్లు ముందర బోతావుంటే, వోళ్లెనికింటే దేవస్థాళం ఏనిగె గూడ బోతావుండె.

ఆడ, జనం! ఒగిటే జనం!

ఆడ తిరణాల మాదిర్తో అయిపాయ. ముందే సన్నంగా వుండే ఆ ఈదిలో, తొక్కిసలాటయిపాయ.

ఆ యేడికె సూసేకుందికి నా మొనుసు పట్టగుల్లా. నేనూ బొయ్యి ఆ యేడికిని దెగ్గిరినించీ సూడాలనుకుంటి. అందర్నీ తోసుకుంటా ముందుకు బొయినా.

ఆడ పుషపాలికి మింద ఆ ఏడుకొండల నామాల సావి, అలివేలు మంగమ్మతోబాటు కొలువై, కన్నులపంట మాదిర్తో కనిపించబట్టె. ఆ వడ్డీకాసులోన్ని యెంతసేపు జూసినా తనివిదీర్లా. అట్టే సూసుకుంటా వోళ్లెనికింటే బోతానే వుండా. నాకు వొళ్లే దెలీలా. నాకు మావోళ్లు గ్యావనానికే రాలా! యెంతసేపున్నానో నాకే తెలీలా. అట్లా శానాసేపుటికి తెలివి దెచ్చుకుంటి. 'హారివారో ... తప్పొయినామేని' సుట్టకారం జూస్తి. ఎంతదూరం జూసినా వొట్టి జనవే కనిపిస్తా వుండారుగానీ యాడా మావొళ్లే కనిపించలా. నాకయితే బలే దుఃఖమొచ్చేసింది. ఎంత నిబ్బరించుకుందామనుకున్నా ఆగలా. నిబాయించుకుండేదానికి మావోళ్ల జాడన్నా ఉంటేగదా! కండ్లల్లో నీళ్లొచ్చేసె.

"అమ్మా! అమ్మా!" అంటా గెట్టిగా అరిసినా.

ఊహు, యాడా మా యమ్మ యెలుగుగానీ, మావోళ్ల ఆనబాలు గానీ లే. అందర్నీ తోసుకుంటా మళ్లా రోడ్డుపక్కకల్లా నడిస్తి. మెరవణి యెల్లిపాయ. కానీ వోళ్ల అయిపే లేకండా పాయె. వోళ్లను పేరు పేరునా బిల్చినా. అయినాగూడా వోళ్లుండే తావే దెలీలా. దాంతో నాకు బలే బయ్యమెత్తుకుండె. యట్ట బోవాల్నో గోచిరానికి రాలా. ఈసారి గెట్టిగానే "అమా! అకా! అపా! అనా!" అంటా మావోళ్లను పేరు పేరునా యాడస్తానే పిల్చబడితి. అయినాగానీ, అంత పెద్ద పట్నంలో నన్ను పట్టించుకున్న నాధుడే ల్యాకపాయె.

అట్ట యాడస్తానే ఆ ఈదీ ఈ ఈదీ తిరిగి తిరిగి మా వోళ్లను తారాడుకుంటా నాలుగ్గాళ్ల మంటపంకాడికి వస్తిని. అబ్బుటికే రేతిరి పదిగంట్ల పొద్దయిపాయ. కడుపులో ఒగిటే ఆకిలి. కొండెక్కి దిగొచ్చిన అలసటవల్లా అమాంతమైన వళ్లు నొప్పులు. అల్తగా వుండె. వొగిటే తూగొస్తావుండె. యాడ బడుకునేది?

వొగ్గడివు యోశన జేసి తలెత్తి జూస్తి.

ఆడ యెదురుగా ... కొంతమంది జనాల్తో నాలుగాళ్ల మంటపం కనిపించె.

మెల్లిగా నడ్చుకుంటా లోపలికి బోతి.

అది పేరుకు నాలుగ్గాళ్ల మంటపమే అయినా అదొక పాతకాలంనాటి పెద్ద దద్దిలం (తలుపులు లేని కట్టడం) దానికి అడుగున పరిసిండే రాళ్ల నవుసదరంగా, దుమ్మూ దూసరా లేకండా సుబ్బరంగానే వుండె. గోడలు మాత్రం తంబకర్ర ఎంగిల్తో, ఎర్రంగా సార్లసార్లగా గనిపిస్తావుండె.

దాన్నిండా ఎవురెవురో బిచ్చగాళ్లు, బైరాగులు, ఏ దిక్కూ లేని అనాథ పిలకాయలు, ఎనుకూ ముందూ లేనోళ్లు పడుకోనుండ్రి. వోళ్లను జూస్తావుంటే వొగపక్క బీతు. ఇంకోపక్కన అల్త (నీరసం). నిద్దర. ఇందకు ముందెప్పుడూ నాకు వళ్లింత బలీనంగా (బలహీనంగా) లే.

ఆడ వొగమూల కూసింత సోటుంటే కూలబడి, అట్ట వొదిగి కూసుంటి.

అంతలో వొగ బైరాగి ఇంకో బైరాగి కోరిక ప్రకారం పాటెత్తుకుండె. ఇంగొగడు ఏకునాదం వాయించబట్టె.

"ఏమి జేతురా భగమతి గురుడా! రామా!
బొందిలో సుకము లేకపాయరా రామా!
కట్టిన ఇల్లిడిసీ, పెట్టిండే పావులిడిసీ
పంచలే గతులాయరా రామా! ॥ఏమి॥
కట్టండి బందిలీ, యెయ్యండీ ఎమిసీలో
రామా!" పాట సాగిపోతావుండె.

అట్ట ఆ పాటింటా ఎంతసేపున్నానోగానీ, వళ్లుమరిసిపొయ్యి అట్టే నిద్దరబొయినా. తెల్లారిందాకా మెలకవే రాలే. తెల్లారి కండ్లు దెరిసి సూస్తే యేముండాది? పొద్దుబారడెక్కుండె. రోడ్డుమింద ఎండ రవరవ అంటా కాస్తా మినమినా రోడ్డు మెరిసిపోతావుండె.

రేతిరంతా అక్కడున్నె జనాలు గూడా శానామంది, లేసి ఎక్కడోళ్లక్కడ ఎల్లిపొయ్యుండారు.,

కడుపులో ఏమొ వొగిటే గోకట! తట్టుకోగుల్లా. వళ్లు కొంచెం తిరగబట్టె. నిన్నెబ్బుడో దిన్నె అన్నం.

అయినా గూడా యట్టోవొగట్ట సమాళించుకుంటా ఆడనే కూకుంటి. నా మొనసుకాపూట నిలకడే ల్యాకపాయె.

'ఇంకెక్కడ బోవాల. వొగదినం గడిసిపాయనే. మళ్లా మా యమ్మా, మా నాయన్ను కండ్లజూస్తానో, లేదో! బుడమింతేనాని!' నేనేదన్నా అడిగితే ఈడు బలే మిడిమేళంవోడు ... కొంతేగాలం నా కొడుకు! మడిసే వడ్డారం (విరుద్దం) ... యగడ్తంకొడుకు ... యెప్పుడూ యేందో వొగటి అడగతా ఏపిస్తా వుంటాడు! అంటా మా యమ్మ కసురుకుంటావుండె. ఇబ్బుడు అయ్యో నా బిడ్డె ... నా బిడ్డె అంటా యాడస్తా వుంటుందేమో? లేకంటే పోతే పొయినాడులే అనుకుంటా వుంటుందా! ఆహాఁ ... అట్టెట్టనుకుంటుంది. వొగతూరన్నా అట్ట పొల్లించుకుండా వుంటుందా? అసలు మా నాయనోళ్లు నన్ను తారాడతా వుండారో ఏమొ. వొగేళ్ల తారాడీ తారాడీ ఇంక కనిపించదులే యని ఇంటికెళ్లిపొయ్యినారో ఏమో! ఇంక నాకు ఈడ దిక్కెవుర్రా దేవుడా!

ఇట్ట యోచన జేసుకుంటా వుంటే, ముందర సుమారిగా నాయంత పిల్లోడే నా మాదిరితోనే తప్పొయినాడో ఏమో ... ఆడ బోతావుండేవోళ్లను అడుక్కుని దుడ్డు దీసుకుంటావుండె.

"సాఁవీ! ఆకలేస్తావుండాది. అన్నం దిని రెండు దినాలాయె. అయిదు పైసాలుంటే ఇయ్యి సాఁవీ!" అంటా సెయ్యి ముందుకు సాంచి శానా బీదమొగం పెట్టుకోని పైసాలడుక్కుంటావుండె.

'నా ఆకలీ తీరాలంటే నేనూ అడక్క తినక తప్పదేమో!' ననుకుంటి. ఇట్టే మద్దేనమైపాయ. నాకోసరమెవురయినా వస్తారనుకుంటి. కానీ ఎవురూ రాలా ... ఇంక ఆ పిల్లోడు సేసిన పనే నేనూ సెయ్యాలనుకుంటి.

అట్టా అడుక్కుంటా రైల్టేసినుకల్లా దిగబడితి. ఆడ ఎదురుగా వొగ కుళాయి దెగ్గిర వో పిలగాడు గుడ్డల్లేకుండానే నీళ్లు బోసుకుంటా వుండె. నేను ఆడికి బియ్యి, ఆడనే నున్న దుమ్ము ఎత్తి అంత నోట్లో ఏసుకోని గబగబా పండ్లు తోముకోని ఆ కుళాయి నీళ్లతో నోరు, మొగం, కాళ్లూ సేతులు కడుక్కోని ఆ నీళ్లే కడుపునిండా తాగేస్తి. దాంతో కడుపు సల్లబడె. పాణం లేసొచ్చె.

సేతిలో జూస్తేనేమో, అడుక్కున్నె పైసలుండె. దాంతో ఇంగొగ ఆలోచశన కూడా వచ్చె. అట్టే అడుక్కోని ఆ దుడ్డుతో మా ఊరు సేరిపోవచ్చనుకుంటి. కానీ ... మా ఊరు తిరపతికి యాపక్క నుండాదో గూడో తుత్రాగా (పూర్తిగా) తెలీదే ... ఎవుర్నడిగేది? ఏమని అడిగేది ...? టేసన్లోకి ఓతే వొగేళ మావోళ్లేమైనా కనిపిస్తారేమొననుకుంటి. టేసిన్లోకి అడుగుబెడితి. కానీ తెలిసినోళ్లెవురూ కనిపించలా. దాంతో ఆ దినం ఆడనే గడిసిపాయ. ఆ టేసిన్లోనే ప్లాటుపారంమింద ఆ రేతిరి నిద్రపోతి.

ఆ మరుదినం మల్లా లేసి, ఆన్నే పైసాలడుక్కోని టేసిన్లోనే ఆ దుడ్డుతో నాస్టాలు తింటా బతికితి.

ఇట్టే రెండు దినాలు గడిసిపాయ. నా గుడ్డలేమొ దుమ్ము గొట్టుకోని నల్లగైపాయ. పైసాలడుక్కోవడం అలవాటుగా మారిపోతా వుండె. నా గుండు నల్లబడతావుండె.

ఆ దినం గూడా అలవాటు పకారం బండిదిగిన పాసింజర్లను పైసాలడుక్కుంటా.. ఆడొగ ముసిలాయనుంటే ... ఆయన్దెగ్గిరికి బొయ్యి నిలబడి, "తాతా! అయిదు పైసాలుంటే ఇయ్యి!" అంటి.

ఆయప్ప నాకల్లా వొగసారి ఎగాదిగా జూసె.

నేనూ వొగతూరి ఆయప్ప మొగం తిక్కు జూస్తి.

నాకు ఆయప్పనేడనో సూసినట్టనిపించె. యాడ జూసినానా అని వొగ్గడివిసేపు యోచన జేస్తి. అట్టే యొచ్చిన జేయంగా జేయంగా గేపకానికొచ్చేశ! దాంతో రూంత ధైర్నం గూడా వచ్చేసె. నేను ఆయప్పను గుర్తుపడితి గానీ, ఆ యప్ప నన్ను గుర్తుపట్టలా!

"తాతా! తాతా! నేనూ ..." అంటి ఆ యప్ప సెయ్యి గోకతా.

"ఎవురు నాయనా నువ్వు?" అనె జేబిలో సెయ్యి బెడతా.

ఆ మాటతో ఆయప్ప అవునో గాదోనంటా గూడా నా కనమానమాయ.

మళ్లా వొగసూరి ఆయప్ప మొగందిక్కు జూస్తి.

## మరో కొత్త జంట!

దర్శకనిర్మాత విజయ్ ఆనంద్ (గోల్డీ) పదిహేనేళ్ల తరువాత రంగప్రవేశం చేయడమేకాక, ఓ కొత్తజంటనూ పరిచయం చేయబోతున్నాడు. వారి పేర్లు ఇంద్రాణీబెనర్జీ, రాజేశ్వర్. పదహారేళ్ల తరువాత తన సోదరుడు గోల్డీ దర్శకత్వంలో నటించబోతున్న నాటి స్టయిల్ హీరో దేవ్ఆనంద్‌తోపాటు అరుంధతి, కామినీకౌశల్, అలోక్‌నాథ్, మొహినీశ్‌బెహల్, మాయాఅలా, దినేశ్‌హింగూ, బేబీ నటాలియా, విజయ్అరోరా, కుల్‌భూషణ్‌ఖర్బందా, రీమా ప్రముఖపాత్రలు ధరిస్తున్నారు. సంగీతం: దిలీప్‌సేన్-సమీర్‌సేన్, పాటలు: నీరజ్, కైఫీఆజ్మీ.

ఫొటో: జగ్దీశ్ఔరంగాబాద్కర్



## ప్రతివ్యక్తీ ఆరోగ్యకార్యకర్త కావాలి!

"ప్రజలు ఆరోగ్యసౌభాగ్యాలతో జీవించడానికి సమాజంలోని ప్రతివ్యక్తీ ఒక ఆరోగ్యకార్యకర్త కావా" లన్నారు డాక్టర్ ముప్వా రామారావు. మనదేశంలో ఉన్న 80% పేదప్రజానీకానికి ఇప్పటికీ సరిపడా వైద్యసౌకర్యాలు అందడం లేదు. ఇప్పటికే అలుముకుని ఉన్న అంటువ్యాధుల నిర్మూలనా కార్యక్రమం ఉద్యమరూపం ధరించడమేకాకుండా, కొత్తవ్యాధులు సోకకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలి. దీనికోసం ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలుకూడా ముందుకు రావాల్సిన అవసరముంది. అంటువ్యాధుల గురించి శ్రీ రామారావు మాట్లాడుతూ క్షయకవ్యాధిగురించి సోదాహరణంగా వివరించారు. ఇది అతిసునాయాసంగా నిర్మూలించబడే రోగాల్లో ఒకటి అయినా, దీనిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ సూచనలమేరకు ప్రభుత్వం క్షయ నిర్మూలన కేంద్రాలను నెలకొల్పినా, సరియైన మందులు అందించడంలేదని, అసలు ప్రభుత్వమే ఉచితంగా వైద్యసదుపాయం అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో మందులు దొరకనందున రోగులు ప్రైవేటు ఆసుపత్రులచుట్టూ తిరుగుతూ, వారి ఖరీదైన వైద్యాన్ని భరించలేక మధ్యలోనే మందులు వాడడం మానివేస్తున్నారని చెప్పారు. అంటురోగాలు, ప్రాథమికచికిత్స వాటిపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు తమ పరిధిలో చేతనైన సేవలందించేందుకు త్వరలో ఒక పథకాన్ని సిద్ధం చేస్తున్నట్లు, స్థానికవైద్యులతో ఎంపిక చేసుకున్న గ్రామాల్లో వైద్యశిబిరాలను



నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆ యా గ్రామాల్లో ఎంపిక చేసిన కార్యకర్తలద్వారా అనునిత్యం ఆరోగ్య పరిరక్షణగురించి తెలియపరుస్తూనే గతంలో ఉన్న అంటువ్యాధుల నిర్మూలనకు ఉపక్రమిస్తామని తెలిపారు. "ప్రతివ్యక్తీ ఆరోగ్యంతో ఉన్నప్పుడే ఏ పని అయినా చేయగలుగుతాడనే స్పృహను కలిగించగలిగితే తాము చేపట్టే కార్యక్రమానికి ఫలితం దక్కినట్లు" అన్నారు.

ఎస్.జె. శర్మ, మిర్యాలగూడ

అనమానం లా!

అదే గెడ్డం!

అదే రావు! (గాంభీర్యం)

అదే నామాలు!

అదే మొగం సాయ! సిమ్లా యాపిలి మాదిర్తో.

"నేను, తాతా! మూడు దినాలబ్బుడు గోగర్భంకాడ కనిపించి మాతోబాటు ఆడ సాంబువ్వ (వరన్నం) తింటివి గదా!" అంటి.

ఆయప్ప వొగఛణం ఇచిత్రకపాయ.

"కొండమింద ఎందురో బోడిగుండోళ్లు కనిపిస్తారు నాయనా! అందులో నువ్వే గుండోడివో నేనెట్ల గుర్తుపట్టేది?"

"మాది గురంకొండ దెగ్గిర పల్లె. నేను, తాతా! మస్తాన్‌రెడ్డి కొడుకుని! నువ్వు మా సంత సాయిబు ... నామాల సాయిబు గదా!" అంటి.

అయప్పకు మొత్తంగా గేపకానికొచ్చేసినట్టుండాది.

"వోరి వోరి నువ్వంట్రా! మీవోళ్లెక్కడ?" అంటా అడిగె.

"మూడు దినాలబ్బుడు బజార్లో పాత్తర సామాన్లు కొనేటబ్బుడు నేను తప్పొయినా. మా వోళ్లంతా నన్నిడిసిపెట్టేసి పొయ్యిండారు!" అంటా యాడస్తా సెప్తి.

"సరే, ఫరవాలేదులే! యాడవద్దు! నిన్ను దేవుడు సల్లంగ జూసినాడు. మీవోళ్లు సేసుకున్నె పూజాఫలం నువ్వు నాకు అగుపించినవ్!" అంటా నన్ను దెగ్గిరికి తీసుకోని, ఆడనే వొగ వోటల్లో నాస్టాలు తినిపించె. జేబీనిండా మిఠాయిలు దీసిచ్చె.

ఆయప్ప సేతిలో ఇంకా ఏదో సరుకుల మూటకూడా వుండె. ఆ సరుకుల మూటెత్తుకోని, నన్ను బిల్చుకోని బస్టాండుకొచ్చి, ఆడ గురంకొండ బస్సెక్కి కూసోని, నన్ను పక్కలో కూసోబెట్టుకుండె.

అట్ల గుర్రంకొండ దీసకపొయ్యి ఆయప్ప నన్ను ఆ మరునాడు మావోళ్ల దెగ్గిరికి తీసకపాయ.

నా ఆశ వదులుకోని అబ్బుటికే ఇళ్లు సేరుకోనున్నె మా వోళ్లు నన్ను జూసి శానా సంబరపడిపోయిరి.

వోళ్ల బిడ్డను వోళ్లదెగ్గిరికి తిరిగి సేర్పినందుకు ఆ యప్పను దేముడు మాదిర్తో జూసిరి. ఎన్నెన్నో మరేదలు జేసిరి. ఇంకెన్నో సలాములు జేసిరి.

"ఏమ్మామా ... ఈడు తప్పొయినా కాన్నించీ ఇబ్బుటిదాకా వాళ్లమ్మ సద్దినీళ్లుగూడా ముట్టలా! ఆమెకు పెద్ద మనేద బట్టుకున్నట్టయిపాయ." ఆయప్పతో మాయమ్మ పరిస్తితి గురించి సెప్పె మాయప్ప.

"ఏముండాది మస్తాన్‌రెడ్డీ! అంతా మీరు సేసుకున్నె పున్నెం. నేను మీరొచ్చేసిన మరుదినం కొండ దిగి, ఆణ్నించీ కాళాస్తిరి, నారాణవనం పోతి. ఆణ్నించీ నేరుగా నెల్లూరుకాడికి బొయ్యి ఆడుండే మా మస్తానయ్య దర్గా జూసుకోని ఆడనే సంతగ్గావాల్సిన సరుకులు కొనుక్కోని తిరపతిలో బండి దిగితి. మీవోన్ని పట్టుకొస్తి. ఆడ దిగకుండా గనక నేరుగా వచ్చేసింటినో మీవోడు దొరికిండేవోడే గాదులే!" వివరంగా జెప్పె నామాలసాయిబు.

అట్ల కొండన కనిపించి, మళ్లా నన్ను మావోళ్ల దెగ్గిరికి సేర్పించిన మా నామాల సాయిబు నిజంగా మొగలాయె. పుడింగిల్లుకి పుడింగే.

ఆయప్ప సాయిబయినా గూడా ఆయప్ప మాటాడే బాసలో యాడా తురకానం (ఉర్దూ) యాసే కనిపించలా.

అద్దోమాదిరిగా నామాల సాయిబు మాకు ఇంకా బాగా వప్పారుసుట్టం (చుట్టరికం లేని బంధువు) అయిపాయ.

అబ్బుటినించీ ఆయప్ప సచ్చేదాకా మా పండగలకూ, పబ్బాలకూ సుట్టం మాదిరిగా మా ఇంటికొచ్చిపోతావుండె.

ఆయప్ప సచ్చి ఏ లోకానుండాడోగానీ మాయమ్మ ఇబ్బుటికీ అంటానే ఉంటాది.

"ఈ జగతికంతా పరమాత్తుడు ఆ యెయ్యంకటేస్పుడు దేముడయితే, మాకు మాత్రం ... మావోన్ని మాకు దక్కించిన ఆ నామాల సాయిబే నిజమైన దేముడు!" ■